# ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



- డాక్టర్ సాయి సింధుకు వినతి పత్రం అందజేసిన ఆశావర్కర్లు

**చిన్నశంకరంపేట ఆగస్టు 19 (సిరి న్యూస్):** ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చిన్న శంకరంపేట మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశ వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ జూన్ నుండి ఇప్పటివరకు తమకు కనీస వేతనాలు అందలేదని తద్వారా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ యొక్క కుటుంబాలను పోషించలేని పరిస్థితిలో ఉన్నామని సరైన సమయంలో జీతాలు చెల్లించాలని అలాగే ఎం.సి.ఎచ్ డెలివరీలకు వెళ్ళినప్పుడు తమకు సరైన భోజన సదుపాయం కూడా కల్పించడం లేదని ఒక్కోసారి రెండు నుంచి మూడు రోజులు ఎం.సి.హెచ్ హాస్పిటల్ లోనే ఉండాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, క్లిష్ట సమయం కరోనా సమయంలో కూడా సేవలు చేశామని గుర్తు చేశారు. ఆశా వర్కర్లకు కూడా ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని అలాగే ప్రసూతి సమయంలో వేతనంతో కూడా సెలవులు ఇవ్వాలని వారు కోరారు. ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల యొక్క సమస్యలను పరిష్కరించి తమ యొక్క జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి



**అల్లాదుర్గం. ఆగస్టు 19 (సిరి న్యూస్):** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ శేషారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సమావేశం లో మాట్లాడుతూ గత వారం రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, మండలంలోని వివిధ గ్రామాల్లో తెగిన చెరువు కుంటలను, ధ్వంసమైన రోడ్లను వెంటనే బాగు చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. అల్లాదుర్గం మండలంలోని అన్ని గ్రామాలలో దెబ్బతిన్న చెరువులు కుంటలను, ధ్వంసమైన రోడ్లు, పంట పొలాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులు ఆదేశించినట్లు పంట నష్టపోయిన రైతుల వివరాలు వర్షాలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరినట్లు వెంటనే ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరున్నారు.

# పాక్షికంగా దెబ్బతిన్న రెండు ఇళ్లు

- తహసీల్దార్ బాలలక్ష్మి



**వెల్దుర్తి ఆగస్టు 19 (సిరి న్యూస్):** వెల్దుర్తి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని చర్లపల్లి తండాలో రెండు గుడిసెలు పాక్షికంగా దెబ్బతిన్నాయని తహసిల్దార్ బాల లక్ష్మి తెలిపారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని స్థానికులు అధికారులను కోరారు.నష్టపోయిన తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవా లని బాధితులు డిమాండ్ చేశారు.ఆర్ఐ నర్సింగ్ యాదవ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షానికి పెచ్చులూడిన పంచాయతీ భవనం

- ప్రమాదకరంగా ఉన్న భవనాన్ని కూల్చాలన్న గ్రామస్తులు



**కౌడిపల్లి ఆగస్టు 19 (సిరిన్యూస్):** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో పంచాయతీ భవనం మంగళవారం భారీగా పెచ్చులూడింది. దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గ్రామ నడిబొడ్డున ఉన్న పంచాయతీ కార్యాలయంలో ఉదయం ఒక్కసారిగా పెచ్చులూడి పడిపోయింది. ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. పంచాయతీ భవనాన్ని వెంటనే అధికారులు కూల్చివేయాలని గ్రామస్తులు అన్నారు. అలాగే నూతనంగా మంజూరైన పంచాయతీ భవనాన్ని వెంటనే నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఏదేమైనాప్పటికీ ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో గ్రామస్తులంతా ఊపిరి పీల్చుకున్నారు.

# పుట్టినరోజు వేడుకలో సునీత రెడ్డి



**కౌడిపల్లి ఆగస్టు 19 (సిరి న్యూస్):** మండల పరిధి తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద మంగళవారం కౌడిపల్లి గ్రామానికి చెందిన యువ బి ఆర్ ఎస్ నాయకులు మంగళపర్తి సందీప్ ప్రియాంక దంపతుల కుమారుడు మంగళపర్తి గురువీర్ రుద్ర దేవరాజ్ మొదటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిరంజీవి గురువీర్ రుద్ర దేవరాజ్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుటుంబ సభ్యులు మంగళపర్తి డాక్టర్ సత్యం ,శ్రీకాంత్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు చిలుముల దుర్గారెడ్డి, చిలుముల రాజిరెడ్డి ,పోలా నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ రాజునాయక్, కోనాపూర్ సంతోష్, బండ సాయ గౌడ్ నాయకులు, అభిమానులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తి అదృశ్యం



**నార్సింగి, ఆగస్టు 19 (సిరి న్యూస్):** బంధువుల ఇంటికి ఫంక్షన్ కని ఇంటి నుంచి బయలుదేరిన వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పులిశెట్టి రాజు (45) ఈ నెల 17 న సాయంత్రం కామారెడ్డి లోని బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉందని అక్కడికి వెళుతున్నట్లు భార్య శ్యామల కు చెప్పి బయలుదేరాడు. అదే ఫంక్షన్ కు రాజు భార్య శ్యామల 6:30 కు చేరుకుని చూడగా రాజు కనపడలేదు. వర్షం కురుస్తుండటం వల్ల శ్యామల కామారెడ్డి లోనే ఉండిపోయి మరుసటి రోజు ఇంటికి చేరుకుని చూడగా భర్త అక్కడ కూడా కనబడలేదు. చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో రాజు భార్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. రాజు ఇంటి నుంచి బయలు దేరినప్పుడు గోధుమ రంగు షర్టు, నల్లని ప్యాంటు, తెల్లని తువ్వాలు వేసుకున్నాడని, చామన ఛాయ రంగు, కోల ముఖం, ఎత్తు 5'4" ఉంటాడని, ఆచూకీ తెలిపిన వారు నార్సింగి పోలీస్ స్టేషన్ లో తెలపాలని ఎస్ఐ సృజన కోరారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్



**సదాశివపేట.ఆగస్టు 19 (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణం లోని లోపలి కోట హనుమాన్ మందిరంలో ఈశ్వర, నందీశ్వర, నవగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఉదయం 9 గంటలకు మడుగుల సర్వోత్తమ శర్మ అర్చక బృందం చే ఆవాహిత దేవత పూజ, అష్టోత్తర 108 కళాశాలతో మహోన్న వనం, మూల మంత్ర హోమంలో తదితర పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద విస్తరణ చేశారు. బుధవారం నాడు విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించే కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలన్నారు. హోమం లో పాల్గొన్న దంపతులు మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజ్ గౌడ్. మునిపల్లి వెంకటేశం. గుజ్జరి శంకర్. మునిపల్లి మాణిక్. గాజుల ప్రవీణ్ దంపతులచే హోమం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మఠం చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పోల మనోహర్ నిర్మల, గాజుల అశోక్, బలరాజ్,జలరాం మనోహర్, గున్నాల సత్యనారాయణ, పోల సంగమేశ్వర, లోపలి కోట పద్మశాలి కులదైవ సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం, లోపలి కోట పద్మశాలీలు, భక్తులు పాల్గొన్నారు.